# అపెరల్ ఫర్ గ్రేట్ లైఫ్ స్టైల్

**ఇప్పుడిప్పుడే శరవేగంగా విస్తరిస్తున్న మరో రంగం అపరెల్ డిజైనింగ్. పాదాలకు ధరించే చెప్పుల నుంచి వేసుకునే బట్టల వరకు రూపకల్పనను అపరెల్ డిజైనింగ్‌లో భాగంగా చెప్పవచ్చు. ప్రపంచీకరణ, జీవన ప్రమాణాల్లో పెరుగుదల వంటి కారణాలతో ప్రతి ఒక్కరూ హుందాతనాన్ని అందించే దుస్తుల వైపు దృష్టి సారిస్తున్నారు. దీంతో అపరెల్ రంగంలో నిపుణుల అవసరం పెరుగుతోంది. అపరెల్ విభాగంలో కోర్సుల బోధనలో అపరెల్ ట్రైనింగ్ అండ్ డిజైన్ సెంటర్‌కు దేశ వ్యాప్తంగా ఎంతో పేరుంది. ఇదే కాకుండా చాలా సంస్థలు అపెరల్ విభాగంలో వివిధ రకాల కోర్సులు అందిస్తోన్నాయి.**

అపరెల్ విభాగంలో కోర్సుల బోధనలో అపరెల్ ట్రైనింగ్ అండ్ డిజైన్ సెంటర్ దేశవ్యాప్తంగా ఎంతో పేరు గడించింది. అపరెల్ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ నేతృత్వంలో సాగే ఈ సెంటర్లలో ఇంటర్మీడియెట్ అర్హతగా పలు కోర్సులను బోధిస్తున్నారు. మన రాష్ట్రంలో హైద రాబాద్‌లోనూ ఈ సెంటర్‌ను నెలకొల్పారు. దీంతో పాటు ఢిల్లీ, గుర్గావ్, నోయిడా, ఫరీదాబాద్, లూధియానా, ముంబై, కాన్పూర్, జైపూర్, కోల్‌కతా, చెన్నై, తిర్పూర్, బెంగళూరు, తిరువనంతపురం లలో కూడా అపరెల్ ట్రైనింగ్ అండ్ డెవలప్ సెంటర్లు శిక్షణ కోర్సులను నిర్వహిస్తున్నాయి.

**ఇంటర్మీడియెట్ అర్హతగా ప్రవేశం లభించే కోర్సుల వివరాలు..**

డిప్లొమా ఇన్ అపరెల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ, వ్యవధి: ఏడాది; డిప్లొమా ఇన్ ఫ్యాషన్ శాంప్లింగ్ అండ్ కో ఆర్డినేషన్, వ్యవధి: ఏడాది; డిప్లొమా ఇన్ టెక్స్‌టైల్ డిజైన్ అండ్ ప్రొడక్షన్, వ్యవధి: ఏడాది; సూపర్ విజన్ అండ్ క్వాలిటీ కంట్రోల్ కోర్స్, వ్యవధి: ఆరు నెలలు. ఇండోర్‌లోని డిజైన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా కూడా అపరెల్ డిజైన్ అండ్ మెర్కండైజింగ్ ఐచ్ఛికాంశంగా నాలుగున్నరేళ్ల బ్యాచిలర్ డిగ్రీ కోర్సుని అందిస్తోంది. ప్రతి ఏటా నిర్వహించే డిజైన్ అప్టిట్యూడ్ టెస్ట్‌లో ర్యాంకు ఆధారంగా 30 మందికి ప్రవేశం కల్పిస్తారు. నోటిఫికేషన్ ఏటా ఫిబ్రవరి లేదా మార్చిలో వెలువడుతుంది.

**టెక్స్‌టైల్ టెక్నాలజీ:**

అపరెల్ రంగంలో అత్యంత ప్రాచుర్యం పొందిన విభాగం టెక్స్‌టైల్ టెక్నాలజీ. మన దేశంలో ఇంటర్మీడియెట్ అర్హతగా పలు ఇనిస్టిట్యూట్‌లు టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సుని డిప్లొమా, బ్యాచిలర్ డిగ్రీ స్థాయిలో బోధిస్తున్నాయి. వీటిని పూర్తి చేసుకుంటే టెక్స్‌టైల్ మిల్స్, ఎక్స్‌పోర్ట్ హౌసెస్, టెక్స్‌టైల్ డైయింగ్ అండ్ ప్రింటింగ్ యూనిట్స్‌లలో ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. ఆర్ అండ్ డీ, క్వాలిటీ కంట్రోల్ అండ్ మేనేజ్‌మెంట్ తదితర విభాగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చు.

**టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సులను అందిస్తున్న సంస్థలు:**

- టెక్నలాజికల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్స్‌టైల్స్, భివాని; ఇంటర్మీడియెట్ (ఎంపీసీ) అర్హతగా బ్యాచిలర్ ఆఫ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ అండ్ టెక్స్‌టైల్ కెమిస్ట్రీ కోర్సుని అందిస్తోంది. **సీట్లు:** 80
- గవర్నమెంట్ సెంట్రల్ టెక్స్‌టైల్ ఇనిస్టిట్యూట్, కాన్పూర్; బ్యాచిలర్ ఆఫ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సుని ఆఫర్ చేస్తోంది. ప్రవేశ పరీక్ష ద్వారా సీట్ల కేటాయింపు ఉంటుంది. **సీట్లు:** 60
- అలగప్పా కాలేజ్ ఆఫ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ, చెన్నై;
  **కోర్సు:** బ్యాచిలర్ ఆఫ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ
  **ఎంపిక:** ప్రవేశ పరీక్షలో ర్యాంకు ఆధారంగా సీట్లు: 25
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీ; బ్యాచిలర్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్, **సీట్లు:** 60
- గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, మసాబ్‌ట్యాంక్, హైదరాబాద్; **సీట్లు:** 40
- గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, సిరిసిల్ల; **సీట్లు:** 30
- గవర్నమెంట్ టెక్స్‌టైల్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్, గుంటూరు; 30

SAKSHI